క్లుప్తంగా

నేడు సుజాతనగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఒంగోలు సబర్బన్: నగరంలోని సుజాత నగర్ పరిసర ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఒంగోలు నగర విద్యుత్ శాఖ డీఈఈ కేవీ.పాండురంగారావు తెలిపారు. సుజాత నగర్‌తో పాటు సోనియాగాంధీ నగర్, చెన్నకేశవ మాన్యం, ఎన్‌టీఆర్ పార్కు, రెవెన్యూ కాలనీ, ఊర చెరువు, సమైక్యతా నగర్, కొత్త కూరగాయల మార్కెట్, ఆర్‌టీసీ బస్టాండ్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లతో పాటు విద్యుత్ లైన్లలో మరమ్మతులు, చెట్లుతొలగించడం కారణంగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఒంగోలు టౌన్: వేసవి ఎండలు మండిపోతున్న నేపథ్యంలో మంచినీటి వసతి కోసం విస్తృతంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ వీరభద్రాచారి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బాటసారులు, వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల కోసం పంచాయతీలు, మున్సిపాలిటీలు, నగర కార్పొరేషన్ కార్యాలయం వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉష్ణోగ్రతలను తగ్గించడానికి కూడళ్లలో తెర పందిళ్లు, వడగాల్పుల నియంత్రణ కోసం ఓఆర్ఎస్ లాంటివి పంపిణీ చేయాలన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా ఆదిరెడ్డి

సంతనూతలపాడు: జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా సంతనూతలపాడు మండలం ఎండ్లూర్ వీఆర్వో అన్నపురెడ్డి చిన్న ఆదిరెడ్డి ఈ మేరకు నియమితులయ్యారు. ప్రస్తుతం ఆదిరెడ్డి జిల్లా వీఆర్వోల సంఘం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో సంతనూతలపాడు మండల వీఆర్వోలు సంఘం అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు, పలువురు వీఆర్వోలు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రకృతి వ్యవసాయంతో ఉపయోగాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న వికాస్

కొత్తపట్నం: ప్రకృతి వ్యవసాయంతో ఉపయోగాలు ఉంటాయని ప్రకృతి వ్యవసాయ మండల టీం లీడ్ వికాస్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వజ్జిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 వార్షిక ప్రణాళిలో ఖరీఫ్ సీజన్‌లో నూరు శాతం ప్రకృతి వ్యవసాయం సాగుబడి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దేల జాలిరెడ్డి, సిబ్బంది నరసింహులు, రెడ్డప్ప, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచితే చర్యలు

పామూరు: లైసెన్స్ లేకుండా బాణసంచా నిల్వ ఉంచితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో మంగళవారం కనిగిరి సబ్‌డివిజన్ పరిధిలోని పామూరు, కనిగిరి, కొండపి సర్కిళ్ల పరిధిలో సీఐ, ఎస్సైలతో నెలవారీ క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ఫ్యాన్సీ దుకాణాలు, జనావాసాల మధ్య దుకాణాల్లో బాణసంచా నిల్వ ఉంచరాదన్నారు. చిన్నపాటి పొరపాటుజరిగినా ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, ఇటీవల అనకాలపల్లిలో ప్రమాదాన్ని గుర్తుచేశారు. చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బయటకు వెళ్లే సమయంలో తాళాలు వేసి పక్క వారికి సమాచారం ఇవ్వడం మంచిదన్నారు. ఇటీవల పోక్సో కేసులు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సీఐ ఎం భీమానాయక్, ఎస్సై టి.కిషోర్‌బాబు, సీఎస్‌పురం ఎస్సై ఆర్.సుమన్, వెలిగండ్ల ఎస్సై జి.కృష్ణపావని తదితరులు పాల్గొన్నారు.

రాజస్తాన్ లారీ డ్రైవర్‌కు జైలు

ఒంగోలు టౌన్: మద్యం మత్తులో లారీ నడుపుతున్న రాజస్తాన్‌కు చెందిన ఒక లారీ డ్రైవర్‌కు న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈనెల 13వ తేదీ రాజస్తాన్‌కు చెందిన లారీ డ్రైవర్ సమీన్ పూటుగా మద్యం తాగి వాహనం నడుపుతున్నాడు. మద్దిపాడు పోలీసు స్టేషన్ పరిధిలో లారీ ఆపిన పోలీసులు బ్రీత్ ఎనలైజర్ ద్వారా చెక్ చేశారు. ఆ పరీక్షలో అతడు పీకలదాక మద్యం తాగినట్లు నిర్ధారణ అయింది. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు మంగళవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. మద్యం తాగి లారీ నడిపిన సమీన్‌కు 10 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పౌష్టికాహారం అందించే బాధ్యత మీదే



మద్దిపాడులో మాట్లాడుతున్న ఎంపీడీఓ, తహశీల్దార్



మద్దిపాడులో కార్యక్రమానికి హాజరైన అంగన్‌వాడీ సిబ్బంది



కొత్తపట్నంలో మాట్లాడుతున్న పీహెచ్‌సీ డాక్టర్

మద్దిపాడు:

చిన్నారులకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత సిబ్బంది మీదే ఉంటుందని ఎంపీడీఓ డీవీఎస్ ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో అంగన్‌వాడీ వర్కర్లకు ఆరోగ్యకరమైన తినుబండారాలను తయారు చేసే విధానం, వాటిని నిల్వ చేసే విధానంపై పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు రుచి కరమైన పదార్థాలు పెడితే వారు అంగన్‌వాడీ సెంటర్లకు వస్తారని, వారి ఆరోగ్య పరిస్థితులు గమనిస్తూ సంపూర్ణ పోషణ అందించాలన్నారు. ప్రభుత్వం చిన్నారులకు బాలింతలకు గర్భిణులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తుందని, అంగన్‌వాడీ వర్కర్లు ప్రభుత్వం ఇచ్చే ఆహారాన్ని ఏవిధంగా తయారు చేసుకోవాలో నేర్చాలన్నారు. ఈక్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పదార్థాలను అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసి ప్రదర్శన చేశారు. ఎంఈఓలు ఎంవీఆర్ ఆంజనేయులు, మెడబలిమి శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ వర్కర్ అంగన్‌వాడీ సెంటర్‌లలోని పిల్లలను అందరినీ ప్రాథమిక పాఠశాలలలో చేర్పించాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ సృజన్‌కుమార్, ఏపీఎం సుబ్బారావు, సీహెచ్‌ఓ లలితమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు జయలక్ష్మి నాగరాజ, పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్‌పీలు, పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడాపై అవగాహన ర్యాలీ

సంతనూతలపాడు: మండలంలోని మంగమూరు, కామేపల్లివారిపాలెం అంగన్‌వాడీ సెంటర్ల పరిధిలో ఆదివారం మద్దిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల బరువు, ఎత్తు కొలిచారు. వారు ఏ విధమైన గ్రేడ్‌తో ఉన్నారో గుర్తించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువ గల పౌష్టికాహారం గురించి వివరించారు. పోషకాహార లోపం, రక్తహీనతను నివారించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు ఆర్.పార్వతిబాయి, పి. నాగలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పి.అంజలి, ఎస్కే ఖాదర్ నిషాబేగం, ఎస్. మాధవి, కే విజయమ్మ, కే పూర్ణచం ద్రావతి, యూవీ శేషమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం చేయాలి..

ప్రభుత్వ పాఠశాలలలో నమోదైన విద్యార్థులు అందరూ తిరిగి పై తరగతుల్లో అదే ప్రభుత్వ పాఠశాలలలో చేరేందుకు గాను వారి తల్లిదండ్రులను మరింతగా చైతన్య పరచాలని మండల స్పెషల్ ఆఫీసర్ జెడ్పీ సీఈవో బీ చిరంజీవి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయిలో వివిధ శాఖల ఉద్యోగులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పోషణ పక్వాడా కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు చేపట్టబోయే పేర్ల నమోదు విధివిధానాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ విద్యా సంవత్సరం చివరి రోజుల్లో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల 21వ తేదీ లోపు చేర్పించాలన్నారు. ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఆపై తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంపీడీవో కోరారు. ప్రతి గ్రామంలో ఇందుకు సంబంధించి అవగాహన ర్యాలీలు ఏర్పాటు చేసి డ్రాప్ ఔట్స్‌ను నివారించాలన్నారు. సమావేశంలో ఎంఈఓ. డి.వెంకారెడ్డి, వెలుగు ఏపీఎం. టీ. బాబురావు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు నాగలక్ష్మి, పార్వతి బాయి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంలో చిరుధాన్యాల పాత్ర కీలకం

కొత్తపట్నం: పోషణ పక్వాడా కార్యక్రమం ద్వారా పిల్లలకు పోషకవిలువతో కూడిన ఆహారం లభిస్తుందని ఈతముక్కల సెక్టార్ సూపర్ వైజర్ జి.రమా అన్నారు. ఈతముక్కల సెక్టార్ పరిధిలో అంగన్‌వాడీ-3లో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ సీఎంఏఎం మాడ్యూల్ అమలు ద్వారా పోషకాహార లోపం, ఊబకాయ లోపాన్ని తగ్గించడానికి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంచడానికి చిరుధాన్యాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి..

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం వేగవంతం చేయాలని ఎంపీడీవో పీ శ్రీకృష్ణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బంగారు బాల్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా క్యాంపెయిన్ నిర్వహించాలని కోరారు. 1 నుంచి 9వ తరగతి వరకు ప్రస్తుతం చదువుతున్న తరగతి నుంచి పైస్థాయికి ప్రమోట్ చేయడానికి ప్రతి సీఆర్పీ పనిచేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో వేణు, ఎంఈవో 1 ,2 తులసీ, పద్మావతి, సీఆర్పీలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ పాల్గొన్నారు.

బడి మానివేసిన పిల్లలను బడిలో చేర్పించాలి..

నాగులుప్పలపాడు: బడి మానివేసి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించి నమోదు చేయాలని ఎంపీడీవో వై మహాలక్ష్మి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో విద్యాశాఖాధికారులు, ఐసీడీఎస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్స్, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిమానివేసిన పిల్లలను వంద శాతం బడిలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖాధి కారులు టి రవి, ఈవీ రమణయ్య, సూపరిండెంటెంట్ దక్షిణామూర్తి అంగన్‌వాడీ సూపర్ వైజర్లు ఉషా, శ్రీదేవి పాల్గొన్నారు.



నాగులుప్పలపాడులో మాట్లాడుతున్న ఎంపీడీవో మహాలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎన్‌పాడు ఎంపీడీవో సురేష్‌బాబు



కొత్తపట్నంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీకృష్ణ

అప్రమత్తతే ప్రమాదాలకు పరిష్కారం

ఒంగోలు టౌన్: అప్రమత్తతే అగ్ని ప్రమాదాలకు పరిష్కారమని.. వేసవిలో ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత చర్యలు తీసుకోవాలని జిల్లా అగ్నిమాపక దళ అధికారి కే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్, సీఎంఆర్ షాపింగ్ మాల్, రైల్వే స్టేషన్‌లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బస్టాండు ఆవరణలో ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేసి తీసుకోవాల్సిన జాగ్రతలను వివరించారు. ప్రజలకు అర్థమయ్యేలా డెమో నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో శ్రీనివాసులు, గ్యారేజి ఇన్‌చార్జి విజయ, రైల్వే స్టేషన్ మాస్టర్ ఏసుదానం, జిల్లా సహాయక అధికారి వి.శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ గ్యారేజీలో డెమో నిర్వహిస్తున్న అగ్నిమాపక దళ సిబ్బంది

వైభవంగా అయ్యప్పస్వామి ప్రతిష్ఠ వార్షికోత్సవం



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఒంగోలు మెట్రో: వైభవంగా అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని కొత్తపట్నం బస్టాండ్ కూడలిలో ఉన్న అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ 30 వార్షికోత్సవాలు జరిపారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు స్వామివారి మూలవిరాట్‌కు సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు స్వామి దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం ఆలయ చైర్మన్ కాశీ వెంకటేశ్వరరావు భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో కొటారి నాగేశ్వరరావు, ట్రెజరర్ శివగోవర్ధన్‌రావు, దాసరి హరి కోటేశ్వరరావు, చలవాది రామాంజనేయులు, కనమర్లపూడి బాల బొమ్మిశెట్టి, మహేష్ కార్యక్రమాలను పర్యవేక్షించారు

వైఎస్సార్ సీపీ మండల కమిటీల ఎంపిక

చీమకుర్తి రూరల్: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, సంతనూతలపాడు ఇన్‌చార్జ్ మేరుగు నాగార్జున కూర్పుతో మండల నూతన కమిటీ ఎంపిక చేసినట్లు మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా యన్నం శేషురెడ్డి, చీదర్ల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీలుగా బూతలపల్లి కోటేశ్వర్లు, పొన్నపల్లి నాగేశ్వరరావు, పిన్నిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాదారపు బహ్మయ్య, సెక్రటరీలుగా పుల్లకూర అంజయ్య, మాగులూరి వీరాంజనేయులు, వేమా ఎలమందయ్య, దుడ్డుకూరి వెంకారెడ్డి, కూరాకుల సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బిరుదుల నాగయ్య, పెమ్మా నరసింహారావు, బొల్లెపల్లి సుబ్బరాజు, రాతికింది వెంకటరావు, పత్తి హనుమంతారావు, యానం పెదయోగయ్య, బూచేపల్లి నాగిరెడ్డి, మువ్వ మాలకొండయ్య, రావులపల్లి వెంకటరావు, దుడ్డుకూరి వెంకటరావు, సుంకర శ్రీనివాసరావు, గుణపాటి వెంకటేశ్వరరెడ్డి, పెరికల నాగేశ్వరరావు, యర్రగుంట్ల వసంతరావు, కందిమల్ల శేషయ్య, పులి శ్రీనివాసరావు మన్నం సుబ్బయ్య, పల్లాపల్లి గోపి, కూరాకుల శ్రీనివాసరెడ్డి, అనుమోలు శింగయ్య, కొల్లూరి శివన్నారాయణ, చల్లగొలుసుల అంకమ్మరావు, రావులపల్లి వెంకటరావు, పాలెపు తిరుపతిస్వామి, కందుల వెంకటరావు, మనిమెల్ల మూర్తయ్య, పులి కోటేశ్వరరావు, తెల్లమేకల వెంకటేశ్వర్లు, గంగవరపు బాలక్రిష్ణ, డి శేషారెడ్డిలను నియమించినట్లు ఆయన తెలిపారు.

మద్దిపాడు మండలం..

మద్దిపాడు: మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా వాకా కోటిరెడ్డి, మండవ బాలచంద్రమౌళి, జనరల్ సెక్రటరీలుగా వల్లంరెడ్డి బాలాంజనేయరెడ్డి, మస్తాన్‌వలి, నాదెండ్ల మహేష్, సెక్రటరీలుగా పిట్టల ఆంజనేయులు, వేమిరెడ్డి భాస్కరరెడ్డి, పైడిపాటి వెంకట్రావు, మద్దినేని శ్రీకాంత్, కన్నెబోయిన వెంకటాద్రి, ఈసీ మెంబర్లుగా గల్లా భానుచంద్ర, అన్నంగి మోహన్, మొలతొటి నాగరాజు పైనం శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్, గంటా యహోషువా మారం అనిల్ రెడ్డి, బేరం నాగార్జున రెడ్డి, కోడూరి అంజయ్య, గోగుల వెంకట్రావు, కొమ్మాల పాటి హరిబాబు, మండవ శ్రీరామమూర్తి, కొలిమి ప్రసాద్, వరికూటి ఆనందరావు, వడ్డెంపూడి సుబ్బారావు, యాదాల పోలురాజు, కన్నెబోయిన శ్రీనివాసరావు కొసనం శ్రీనివాసరావు, ఆడకా రాంబాబు, కొప్పోలు ఆంజనేయులు, కావూరి తిమోతి, జగన్నాధం కోటిలింగం, వంశీకృష్ణారెడ్డిలను ఎంపిక చేశారు.

నేడు విజయదశమి నాటక ప్రదర్శన



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు మెట్రో: తెలుగు నాటక రంగ దినోత్సవం, కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా బుధవారం శ్రీకళా ప్రకాశం ఒంగోలు ఆధ్వర్యంలో విజయదశమి నాటక ప్రదర్శనను నిర్వహిస్తారని శ్రీకళా ప్రకాశం ప్రధాన కార్యదర్శి జి.వెంకటరామయ్య తెలిపారు. మంగళవారం నాటకానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటక ప్రదర్శన ఒంగోలు సీవీఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణ సాయంత్రం జరుగుతుందని తెలిపారు. కళాకారులు కళాభిమానులు, కళాపోషకులు కార్యక్రమంలో పాల్గొని వీరేశలింగం పంతులుకి నివాళులర్పించాలన్నారు. కార్యక్రమంలో పౌరాణిక రంగస్థల నటులు ధేనువకొండ సుబ్బయ్య, రిమ్స్ బాబురావు, జి సుబ్బారావు, పొదిలి బాల గురవయ్య, బ్రహ్మయ్య, జి శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్య పంతులు పాల్గొన్నారు.

చక్రవర్తికి పోస్ట్ డాక్టోరియల్ ఫెలోషిప్



సర్టిఫికెట్ అందుకుంటున్న సూర్యకళ్యాణ్ చక్రవర్తి

ఒంగోలు సిటీ: విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న క్విస్ విద్యాసంస్థల అధినేత నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి అంతర్జాతీయ ఫెలోషిప్ అందుకున్నారు. మలేషియా కౌలాలంపూర్‌లోని టాప్ యూనివర్సిటీ అయిన యూసీఎస్ఐ విశ్వవిద్యాలయం నుంచి పోస్ట్ డాక్టోరియల్ ఫెలోషిప్ (పీడీఎఫ్) అందుకొని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. అంతర్జాతీయ పరిశోధన, నిర్వహణలో కంప్యూటర్ సైన్స్, డిజిటల్ ఇన్నోవేషన్ సహకారం అనేది ఒక ముఖ్యమైన మైలురాయి అనే అంశంపై చక్రవర్తి రీసెర్చ్ చేసినందుకు పీడీఎఫ్ అందించారు. కౌలాలంపూర్‌లో ఏప్రిల్ 12న జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ డిప్యూటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ దాతుక్ టీఎస్, డాక్టర్ రోహన్ బింటి యూసఫ్ సూర్యకళ్యాణ్ చక్రవర్తికి సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ డిజిటల్ ఇన్నోవేషన్ డైరెక్టరు ప్రొఫెసర్ డాక్టరు రాయూన్, క్విస్ కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టరు జాఫర్ పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోస్ట్ డాక్టోరియల్ ఫెలోషిప్ అందుకొని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సూర్య కళ్యాణ్ చక్రవర్తికి ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతరావు, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్‌బాబు, సిబ్బంది ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాకు వన్నె తెచ్చిన అరుణ, అంకమ్మరావు



పురస్కార గ్రహీతలు అంకమ్మరావు, అరుణలను సన్మానిస్తున్న సాహితీవేత్తలు, కళాకారులు

ఒంగోలు మెట్రో: సాహిత్య రంగంలో నరసం నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావులు జిల్లాకు వన్నెతెచ్చారని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారాలు అందుకున్న అరుణ, అంకమ్మరావులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని రచనలు చేసి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోరారు. కార్యక్రమానికి నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ ఉగాది పురస్కారాలను అందుకున్నప్పుడు ఎంత ఆనందం కలిగిందో అంతే ఆనందం ఈ సత్కారం కూడా తమకు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో రచయితలు, కళకారులు తదితరులు పాల్గొన్నారు.

శీతల గిడ్డంగుల్లో బేళ్ల వివరాలు తెలియజేయాలి

టంగుటూరు: రైతులంతా శీతల గిడ్డంగుల్లో ఉన్న బేళ్ల వివరాలను, వాటి నుంచి బయటకు తీసేటప్పుడు బోర్డు వారికి తెలియజేయాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. బేళ్లలో అన్య పదార్థాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులెవ్వరూ అనధికారికంగా పొగాకు అమ్మరాదని తెలిపారు. మంగళవారం జరిగిన వేలానికి కె.చిర్రికూరపాడు, పంగులూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 533 బేళ్లను తీసుకురాగా 464 బేళ్లను కొనుగోలు చేసి 69 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.225, సరాసరి రూ.257.93 పలికింది. వేలంలో 19 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు



తనిఖీ చేస్తున్న ఎస్సై ప్రేమ్‌కుమార్

కొండపి: అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రేమ్‌కుమార్ అన్నారు. స్థానికంగా ఉన్న బాణసంచా గోడౌన్లు, కిరాణా దుకాణాల్లో మంగళవారం సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిల్వ ఉంచిన టపాసులు విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చెన్నకేశవస్వామికి ఊంజల్ సేవ



మంగళ హారతులతో ఊంజల్ సేవ నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

ఒంగోలు మెట్రో: భక్తిశ్రద్ధలతో చెన్నకేశవస్వామికి ఊంజల్‌సేవ నిర్వహించారు. నగరంలోని కేశవస్వామిపేట ప్రసన్న చెన్నకేశవస్వామి వారి దేవస్థానంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, నిత్య హోమాలను భక్తిశ్రద్ధల నడుమ జరిపారు. రాత్రికి ప్రసన్న చెన్నకేశవ స్వామికి మంగళ వాయిద్యాలతో ఊంజల్ సేవ నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మురళీకృష్ణ వారిచే అన్నమాచార్య కీర్తనలను శోత్రలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలను కార్యనిర్వహణాధికారి రావెళ్ల శివశంకర్ పర్యవేక్షించారు.